ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.05.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా తడిసిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర పడవద్దని మహిళా శిశు , సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భరోసా ఇచ్చారు.
2. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలు ఈ ఉదయం విడుదలయ్యాయి.
3. భారతీయ జనతా పార్టీ ఈసారి రాష్ట్రంలో అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని కేంద్ర పర్యాటక మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.
4. రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని, ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో తెలియచేసింది.

SEETHAKKA:

రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ , కల్లాలలోని తడిసిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని , రైతులు అధైర పడవద్దని మహిళా శిశు , సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షం పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకుని భరోసా ఇచ్చే విధంగా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని , తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు

చేయాలని, రైతుల నష్టపోకుండా చూడాలని అధికారులకు సూచన చేశారు. అలాగే ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందన్నారు. రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు.

PN

**PONNAM:**

ఉచిత బస్సు పథకం వినియోగించుకోవడంలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్నీ చర్యలూ తీసుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన జారీ చేస్తూ , ఇంకా రూట్లను , కొత్త బస్సులను పెంచి, పథకాన్ని మరింత విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధానమంత్రి స్థాయిలో జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.

PN

**TPCC:**

మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంపై ప్రధానమంత్రి విమర్శలు చేయడాన్ని TPCC కార్యనిర్వాహక అధ్యక్షుడు నిరంజన్ ఈరోజు ఖండించారు. నరేంద్రమోదీ తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బస్సులో ఉచిత ప్రయాణం వల్ల మెట్రో రైలు ప్రయాణీకులు 50 శాతం తగ్గారనీ, మెట్రో నష్టాలు ఎదుర్కోంటుందని ప్రధానమంత్రి అనడం ఆయన అవగాహనా రాహిత్యాన్ని సూచిస్తోందని నిరంజన్ అన్నారు.

PN

**RESULT:**

ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలు ఈ ఉదయం విడుదలయ్యాయి. విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం , ఉన్నత

విద్యామండలి చైర్మన్ లింబాద్రి తో కలిసి జేఎన్టీయూ హైదరాబాద్ లో ఈ ఫలితాలు విడుదల చేశారు. ఇంజినీరింగ్ లో 74.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా , అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 89.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్ లో ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎస్. జోతిరాదిత్య మొదటి ర్యాంకు , కర్నూల్ జిల్లాకు చెందిన హర్ష రెండో ర్యాంక్ సాధించగా , సికింద్రాబాద్ కు చెందిన రిషి శేఖర్ మూడో ర్యాంకు సాధించాడు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో అన్నమయ్య జిల్లా , మదనపల్లెకు చెందిన ప్రణీత మొదటి ర్యాంకు, విజయనగరానికి చెందిన రాధాకృష్ణ రెండు, హనుమకొండకు చెందిన శ్రీ వర్షిణి మూడో ర్యాంకు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2 లక్షల 40 వేల మంది , అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో 91 వేల మంది విద్యార్థులు ఎప్ సెట్ పరీక్ష రాశారు.

PN

**IRRIGATION:**

National Dam Safety Authority ఇచ్చిన నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లో అందుబాటులో ఉన్న మంత్రులతో చర్చించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖా, మొదలైనవారు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, సేద్యపు, నీటి శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో సమస్యలు, NDSA తన నివేదిక సమర్పించిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యత సంతరించుకుంది.

**MSL**

**ACCIDENT:**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో రామసానిపల్లి గ్రామం వద్ద ఈరోజు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించారు . కామారెడ్డి జిల్లాలోని పిట్లం వైపు వెళుతుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం రోడ్డుపైన జారిపోయి ప్రమాదానికి గురి కావడంతో అక్కడికక్కడే వారు మరణించారు . మృతులను

కామారెడ్డి జిల్లా మదునూరు మండలం, పెద్ద తడకూరు గ్రామవాసులుగా గుర్తించారు. జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

PTC, SANGAREDDY

**NSDCI:**

ఇజ్రాయెల్ లో ఉద్యోగాల్లో నియామకాలు జరిపేందుకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ అంతర్జాతీయ విభాగంతో కలిసి ఒక ప్రత్యేక రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోంది. ఇజ్రాయిల్ లో నిర్మాణ రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయి అని తెలుస్తోంది. Shuttering Carpenters, Ceramic Tillers, Plasterers, Iron Benders వంటి ఉద్యోగాలకు నెలకు 1,20,000 నుంచి 1,35,000 వరకు వేతనం లభిస్తుందని టామ్ కామ్ ఒక ప్రకటనలో ఈరోజు తెలియజే సింది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడంలో ఆసక్తి కలవారు కనీసం ఎస్ఎస్సి పాసై ఉండాలని 21 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలియచేశారు. ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు హైదరాబాదులోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో walk in ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

PN

**STRONG ROOM:**

జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరచిన స్ట్రాంగ్ రూములపై నిరంతరం నిఘా వేసి ఉంచాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈరోజు కేంద్ర అనుబంధ సైనిక దళాలను కోరారు . నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీలో చార్మినార్ శాసనసభ నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమును ఆయన ఈరోజు తనిఖీ చేశారు. 24 గంటల పాటు స్ట్రాంగ్ రూమ్ వద్ద నిఘా కొనసాగాలని నిఘా కెమెరాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

PTC, HYD

**KISHAN REDDY:**

భారతీయ జనతా పార్టీ ఈసారి రాష్ట్రంలో అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు . వరంగల్ , ఖమ్మం , నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల సందర్భంగా యాదాద్రి బైపాస్ రోడ్డు వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ ఆయన ... ఈసారి తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి అనుకూలమైన వాతావరణం ఉందని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో BRS కి వ్యతిరేకంగా ఓటు పడి కాంగ్రెస్ అధకారంలోకి వచ్చిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు తమ సొంత పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేకపోతున్నారు . కానీ లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు వేయమని ప్రజలను అడిగారని ఆయన విమర్శించారు.

PTC, YADADRI

**THUNDERSTORM:**

రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో తెలియచేసింది. రాష్ట్రంలో రానున్న వారం రోజుల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఉండవచ్చునని కూడా తెలుస్తోంది . గత 24 గంటల్లో తెలంగాణలో ఒకటి రెండు చోట్ల వర్షం కురిసింది . అత్యధికంగా గరిష్ట ఉష్ణోగ్రత అదిలాబాదులో నిన్న 37.8°గా నమోదయింది. హైదరాబాద్ లో కూడా ఈ సాయంత్రం అనేక చోట్ల వర్షం పడింది. అత్యధికంగా శేరి లింగం పల్లిలో 6.8 సెంటీమీటర్ల వర్షం , ఉప్పల్ లో 4.7 సెంటీ మీటర్ల వర్షం కురిసింది.

PN

GROUP 1:

జూన్ 9వ తేదీన నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పై టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్ - I పరీక్షను అత్యంత పకడ్బందీగా

నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి మాస్ కాపీయింగ్, లీకేజీలకు తావులేకుండా పరీక్ష ను నిర్వహించాలని, జిల్లాలలో పరీక్షా కేంద్రాల ఎంపికను పూర్తిచేసి, నిర్వహణ భాద్యతలను స్థానిక సంస్థల అధనపు కలెక్టర్లకు అప్పగించాలని కలెక్టర్లకు సూచించారు. సంబందిత అధికారులంతా పరీక్షాకేంద్రాలను సందర్శించి ఫర్నిచర్ , సీసీ కెమెరాలు , త్రాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా నిర్వహించే పరీక్షలకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ నిర్వహణపై ఏర్పాట్ల గురించి సమీక్షించారు. 17 కేంద్రాల్లో 9168 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని , డిపార్ట్‌మెంటల్ అధికారులు , ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు , రూట్ అధికారులు , ఇన్విజిలెటర్లను నియమించాలని సూచించారు. టీఎస్పీఎస్సీ గ్రూప్- 1 పరీక్షను హనుమకొండజిల్లాలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. 22,665 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరువుతున్నారని , 45 కేంద్రాలలో ఈ పరీక్ష జరుగుతుందన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్ నగర్ పట్టణంలో 7 కేంద్రాలు, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో 6 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 2783 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.

PTCS/PN

BHPL COLLECTOR:

టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పి ఎస్ యు , ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజి గా మార్చాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు.

PTC, BHPL

**METRO:** మెట్రో సేవల వేళలో ఎటువంటి మార్పు లేదని హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఈరోజు స్పష్టం చేసింది. మీడియాలో మెట్రో రైళ్ల వేళలో మార్పులు చేశారని వచ్చిన వార్తలకి స్పందిస్తూ హైదరాబాద్ మెట్రో రైల్ ఒక ప్రకటన విడుదల చేసింది. రైలు వలో ఎటువంటి మార్పు లేకపోయినా ప్రయోగ ప్రాతిపదికన ప్రయాణికుల సౌకర్యార్థం శుక్రవారం - సోమవారం మాత్రమే రైలు సేవల వేళలను పొడిగించామని , శుక్రవారం నాడు చివరి రైలు 11 గంటలకు కాక రాత్రి 11 గంటల 45 నిమిషాలకు బయలుదేరుతుందని , మొదటి రైలు ఉదయం 6 గంటల బదులు ఐదున్నరకే బయలుదేరుతుందని స్పష్టం చేశారు.

PN

ITDA UTNOOR:

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 31 తారీకు వరకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు నిర్వహించే క్రీడా శిబిరం సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త అన్నారు.

PTC, ASF

**ACCIDENT:** Three of a family died in a road accident on National Highway at Ramsanipally village in Andole mandal in Sangareddy district today. The victims were going towards Pitlam in Kamareddy district on a two wheeler when it skidded off the road and died on the spot. The deceased were natives of Pedda Thadkur in Madnur mandal of Kamareddy District. Jogipet Police registered a case and bodies were shifted to Government Hospital Jogipet for postmortem.---PTC/6

**NSDCI:** Telangana Overseas Manpower Company Limited (TOMCOM) is conducting a special drive-in collaboration with the National Skill Development Corporation International (NSDCI) to facilitate overseas job placements in Israel. There is a high demand for construction workers in Israel for roles like Shuttering Carpenters, Ceramic Tillers, Plasterers, and Iron Benders. The positions offer an attractive salary package ranging from 1,20,000 to 1,38,000 rupees per month, a TOMCOM statement said today. Candidates interested in applying for these job roles must have at least an SSC (Secondary School Certificate) qualification, a minimum of three years of relevant experience, and be between 21 and 45 years of